



# తులారాశి

చిత్త 3,4 పా॥
స్వాతి 1,2,3,4 పా॥
విశాఖ 1,2,3 పా॥

ఆదాయం : 02
వ్యయం : 08
రాజ్యపూజ్యం : 01
అవమానం : 05

(మీ పేరులోని మొదటి అక్షరం "రా,రీ,రూ,రే,రో,తా,తీ,తే" అను అక్షరములలో ఒకటి అయినచో మీది తులారాశి

visit our website : www.oursubhakaryam.com

ఈ సంవత్సరము ఈ రాశివార్కి వ్యతిరేక ఫలితములు కొద్దిగా అధికంగా ఉండును. స్థానచలనం. వ్యవహార చిక్కులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు అధికం. వ్యాపార, వ్యవహారాదులలో తరుచూ సమస్యలు నూతన వ్యాపారాలలో నష్టం జరుగు సూచన. వివాదాలు, విద్యార్థుకు ఆశించిన విద్యలో సమస్యలు. వివాహ జీవన సమస్యలు. ఈ సంవత్సరము కొద్దిపాటిగా సమస్యలు బాధల తీవ్రత అధికంగా ఉండు సూచన. కాని గ్రహాల పంచమ స్థానం వలన ప్రారంభంలో మూడు మాసములు. ఆ తదుపరి షష్ఠ స్థానం వలననూ, కద్దిగా రిలీఫ్ ఉండును. సమస్యలు పరిష్కారమగును. ఈ సంవత్సరము వ్యయస్థాన శని వలన సమస్యలు అధికం. కనుక శనికి అభిషేకం చేయించుకొనవలెను. నిత్యం శని మంత్రం రోజు 1కి తొమ్మిదిసార్లు జపించేది. కాని నవమస్థాన కేతువు వలన ధనం సర్దుబాటు, ధన సమస్యలు త్వరత్వరగా పరిష్కరింపబడుట జరుగును. అవసరములకు ధనం సర్దుబాటు జరుగును. మొత్తం మీద మిశ్రమ ఫలితాలు కన్పించును.

**మార్చి 2010 :** ఈ మాసంలో ధనాదాయం తగ్గును. ఉద్యోగ, వ్యాపార, వృత్తి జీవనము వార్లకు ప్రోత్సాహం సామాన్యం. స్థానచలనం లేదా మార్పులు జరుగును. ధన వ్యయము అధికంగా జరుగును. మానసికమైన చికాకులు, సమస్యలు పెద్ద వయస్సువార్కి చిన్న పిల్లలకు ఛాతి సంబంధమైన రుగ్మతలు. రక్త సంబంధమైన వ్యాధులు. విద్యార్థులకు అతి కష్టంతో విజయం.

**ఏప్రియల్ 2010 :** అవివాహితుల వివాహ ప్రయత్నాలు ఈ మాసంలో సులభంగా విజయం పొందును. సంతోషకరమైన వైవాహిక జీవన సంఘటనలు. ధనాదాయం సామాన్యం. వ్యాపార వ్యవహారాదులలో సమస్యలు తగ్గుముఖం పట్టును. దూర ప్రాంత జీనవ ప్రయత్నాలు. విజయం పొంది స్థానచలనం ఏర్పడును.

**మే 2010 :** ఈ మాసంలో అడ్డంకులు వ్యవహార చిక్కులు తొలగును. నూతన ఆలోచనలు మంచి రూపం పొంది చక్కటి లాభకరమైన ఫలితములను కలిగించును. వివాదములు తొలగును. సంతోషకరమైన జీవన విధానం. గౌరవం, కోర్టు తీర్పులు అనుకూలం. అవివాహితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందును. విద్యార్థులకు ఆశించిన విద్య లభించును. ఉద్యోగ, వ్యాపార వృత్తి జీవనమువార్లకు మంచి ప్రోత్సాహప్రాప్తి.

**జూన్ 2010 :** ఈ మాసంలో దూర ప్రాంత సందర్శన, దూర ప్రాంత జీవనాన్ని ఆశించువారి కోర్కెలు నెరవేరును. దాయాదులనుండి ఆశించిన ఆస్తి వచ్చును. చక్కటి వివాహజీవనం. అవివాహితుల వివాహ ప్రయత్నాలు నెరవేరును. వ్యాపార, వ్యవహారాలలో జయం. ధన సమస్యలు తొలగును. పితృవర్గం వారి నుండి సహాయం, సంతోషం. నూతన వాహన కోరిక నెరవేరుట. విద్యాలాభాలు, శత్రు విజయాలు ప్రాప్తి.

**జూలై 2010 :** ఈ మాసంలో వ్యాపార, వ్యవహారాదులలో విజయం. నూతన వ్యాపారాలు జయం కలిగించున. రావలసిన పాత బాకీలు వసూలు అగును. నూతన ప్రాంతాలలో సంచారం. అనారోగ్య సమస్యలు తొలగును. కార్యసిద్ధి కార్యలాభం. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందును. నూతన భూసంబంధమైన ఆస్తి సంపాదన కోరిక నెరవేరును. భూ సంబంధమైన వ్యాపారాదులలో లాభం ప్రాప్తించును.

**ఆగస్టు 2010 :** ఈ మాసంలో అతి చక్కటి ధనాదాయం. గౌరవాభమానలు. కళత్ర విషయాలు వ్యతిరేకం. కిడ్నీ సంబంధమైన ఆరోగ్య సమస్యలు, సోదరవర్గం వారితో వివాదాలు. సంతానానికి సంబంధిచిన సమస్యలు. ధనవ్యయము కూడా అధికంగా జరుగును. ఇనుప సంబంధమైన వ్యాపారాదులలో నష్టం లేదా సమస్యలు.

**సెప్టెంబర్ 2010 :** నూతన ఆలోచనలు కార్యరూపం ధరించును. సోదర వర్గంవారితో సమస్యలు కొనసాగును. ధన వ్యయం అధికం. కాని వ్యపార, వ్యవహారాదులు సమస్యలు కలిగించినప్పటికి ధనాదాయం ప్రాప్తించును. కంటికి సంంధించిన సమస్యలు. పితృ వర్గం వారి నుండి సహాయ సహకారములు. నూతన వాహనం కోరిక నెరవేరును. గతంలో ఆగిపోయిన వ్యపార, వ్యవహారములు చక్కటి విజయం పొందును.

**అక్టోబర్ 2010 :** ఈ మాసంలో దూర ప్రాంత జీవనాన్ని ఆశించువారి కోరిక నెరవేరును. వ్యాపారాదులు, ఉద్యోగములతో సమస్యలు, ఆటంకములు, ఉన్నతాధికారుల వలన సమస్యలు కలుగును. రావలసిన ధనము చేతికి వచ్చును. బంధువర్గంతో చికాకులు. పుణ్యక్షేత్ర సందర్శన, పెద్దవయస్సు వార్కి, చిన్న పిల్లలకు జీర్ణ సంబంధమైన సమస్యలు. పితృవర్గం వారికి మంచిది కాదు. నమ్మక ద్రోహం జరుగు సూచన. నమ్మినవారి వలన మోసం జరుగును.

**నవంబర్ 2010 :** ఈ మాసంలో ధనం సర్దుబాటు జరుగును. కుటుంబంలో సంతోషములు. శుభకార్యములు. శత్రు విజయాలు. వ్యాపారాదులు బాగుండును. విద్యర్థులకు మంచిది, నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు లాభించును. ఈ నెల 15వ తేదీ తదుపరి బాగుండును. పుణ్యక్షేత్ర సందర్శన.

**డిసెంబర్ 2010 :** ఈ మాసంలో స్థానచలనం ఆశించువార్కి స్థాన చలన ప్రాప్తి. వ్యాపార, వ్యవహారాదులలో జయం. ధనం సర్దుబాటు జరుగును. వైవాహిక సంతోషాలు. అవివాహితుల వివాహ ప్రయత్నాలు నెరవేరును. శత్రువిజయం.

**జనవరి 2011 :** ఈ మాసంలో కుటుంబ కలహాలు, సోదర ద్వేషాలుజరుగు సూచన. ఆస్తి వ్యవహారాదులలో సమస్యలు వ్యాపారాదులు సామాన్యం. ఈ మాసంలో 13వ తేదీ మంచిది కాదు. వాహన ప్రమాద సూచన. ధన వ్యయము అధికం. దూర ప్రాంత సందర్శన. నూతన పనులు విఘ్నములతో కొనసాగును. నరఘోష అధికం. దృష్టి సంబంధమైన (కంటిచూపు) సమస్యలు.

**ఫిబ్రవరి 2011 :** నూతన గృహసంబంధమైన కోర్కె నెరవేరును గృహంలో సంతోష కార్యములు. భూ సంబంధమైన లాభములు. వివాహేతర పరిచయాలు తీవ్రంగా నష్టం కలిగించును. వైవాహిక జీవనంలో అశాంతి, వ్యాపార, వ్యవహారాదులు బాగుండును. ఈ మాసం చివరిలో ఆకస్మిక సమస్యలు.

**మార్చి 2011 :** ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు. సంతానానికి సంంధించిన విషయాలు ప్రతికూలం. వ్యాపార, వ్యవహారాదులు సామాన్యం. ధనాదాయం సామాన్యం. బంధువలు కలయిక. శత్రుత్వాలు, కోర్టు తగాదాలు, మానసిక అశాంతి, తోబుట్టినవారితో సమస్యలు.


సమస్త జ్యోతిష్య అవసరాలకు, ఆధ్యాత్మిక విషయాలకు, శుభముహూర్తాలకు సందర్శించండి

http://www.oursubhakaryam.com